మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 23.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 16+32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 267 ‖ వెల (Price) రూ.8.00

ఆదివారం, సూర్యోదయం: 6-18, సూర్యాస్తమయం: 6-27. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: నవమి తెల్లవారుజామున 5-38 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ తెల్లవారుజామున 4-17 వరకు. వర్జ్యం: పగలు 1-21 నుంచి పగలు 3-00 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-55 నుంచి సాయంత్రం 6-26 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-49 నుంచి సాయంత్రం 5-38 వరకు. అమృతకాలం: రాత్రి 11-19 నుంచి రాత్రి 12-58 వరకు.



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నాగలిని బహూకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# నిరుడు నిండుగ నీళ్లు.. నేడు ఎందుకీ కన్నీళ్లు?

- మొన్నటిదాకా లేని నీటిగోస ఇప్పుడెట్లొచ్చె?
- ప్రాజెక్టులు ఇప్పుడెందుకు ఎండిపోయినయి?
- ఈ ప్రభుత్వం కరెంటు, నీళ్లు ఎందుకిస్తలేదు?
- కేసీఆర్‌ను ఇప్పుడు రావే.. రావే అంటున్నరు
- కత్తొకనికిచ్చి యుద్ధం ఇంకొకర్ని చెయ్యిమంటెట్ల?
- తెలంగాణకు ప్రధాన శత్రువు కాంగ్రెస్ పార్టీయే
- తెలంగాణను ఆగం పట్టించేందుకు కొందరు రెడీగా ఉంటరు.. యువత జాగ్రత్తగ ఉండాలె
- కుట్రలను పసిగట్టాలె..రాష్ట్రాన్ని కాపాడుకోవాలె

"తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించలేని నాటి నాయకత్వం ఎంతో నష్టం చేసింది. వాళ్ల తెలివితక్కువతనాన్ని ఉద్యమ కాలంలో దద్దమ్మలు, సన్నాసులు అని సమాజం తరఫున ప్రశ్నించా. వ్యక్తిగతంగా కోపమెందుకుంటది? -కేసీఆర్

- ఒక్క పొరపాటు జరిగితే జీవితకాలం దుఃఖమే
- బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- పంటలు ఎండిన రైతుల బాధలను చాటేందుకు మాజీ ఎమ్మెల్యే చందర్ ఆధ్వర్యంలో పాదయాత్ర
- రామగుండం నుంచి ఎర్రవల్లి వరకు 180 కి.మీ వెంట నడిచిన 200 మంది నేతలు, కార్యకర్తలు

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): నిరుడు మండు వేసవిలోనూ నిండు కుండల్లా తొణికిసలాడిన భారీ ప్రాజెక్టులు నేడు ఎందుకు ఎండిపోయి కనిపిస్తున్నాయని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిలదీశారు. రాష్ట్రంలో పదేండ్లు లేని నీటి గోస ఇప్పుడెందుకొచ్చిందని ప్రశ్నించారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రగతి పాలనలో గోదావరి, కాళేశ్వరం ప్రాజెక్టులు అలుగులు దుంకాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలన తెచ్చిన కరువుతో చెరువులు, కుంటలు అడుగంటి ఎడారిగా › 2వ పేజీలో

భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రజల శ్రేయస్సును పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వాలు పనిచెయ్యాలె. అంతేతప్ప వాటిని ఖర్చుకు లింకుపెట్టి ఆలోచన చేయడం తప్పు. తెలంగాణకు సాగు, తాగు నీళ్లు అవసరం. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుకు వెనుకాడకుండా ప్రజలకు మంచినీళ్లు, వ్యవసాయానికి సాగు నీళ్లు అందించాల్సిందే. -కేసీఆర్

## జీపీవోల పాలన!


10,954 గ్రామ పాలన ఆఫీసర్ల భర్తీకి సర్కారు నిర్ణయం › 7

వీఆర్వో, వీఆర్ఏల నుంచి అప్షన్లు

ఇప్పటికి రాలిన మట్టిపూలు 457

## పంట ఎండిందని రైతు ఆత్మహత్య

మెదక్ జిల్లాలో విషాదం › 12




# 25 ఏండ్లు పునర్విభజన వద్దు

## కేంద్రానికి దక్షిణాది రాష్ట్రాల డిమాండ్.. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్‌పై ఐక్యపోరు

- డీఎంకే సారథ్యంలో జేఏసీ తొలి భేటీ
- పాల్గొన్న తెలంగాణ, కేరళ, పంజాబ్ సీఎంలు రేవంత్, విజయన్, మాన్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా 14 పార్టీల నేతలు హాజరు › 13
- కేంద్రం బలవంతంగా డీ లిమిటేషన్ చేపడితే ప్రతిఘటించాలని నిర్ణయం
- వచ్చే నెల్లో హైదరాబాద్‌లో మలి భేటీ

జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజనను దక్షిణాది రాష్ట్రాలు ముక్తకంఠంతో వ్యతిరేకించాయి. మరో 25 ఏండ్లు ప్రక్రియను చేపట్టవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. డీలిమిటేషన్‌పై తమిళనాడు సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ నేతృత్వంలో శనివారం చెన్నైలో జరిగిన జేఏసీ తొలిభేటీకి తెలంగాణ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులతోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు.



డీఎంకే అధినేత స్టాలిన్ నేతృత్వంలో చెన్నైలో జరిగిన భేటీలో కేరళ, తెలంగాణ, పంజాబ్ సీఎంలు, కేటీఆర్, ముఖ్యనేతలు

## ప్రజాస్వామ్యం నియంతృత్వంగా మారొద్దు

- దశాబ్దాలుగా దక్షిణాదిపై కేంద్రం వివక్ష.. డీలిమిటేషన్‌తో ప్రమాదం
- ఎంపీ స్థానాలను యథాతథంగా ఉంచి ఎమ్మెల్యే సీట్ల సంఖ్య పెంచాలి
- ఆర్థిక ప్రగతి, పరిపాలన, అభివృద్ధి ఆధారంగా డీలిమిటేషన్ చేయాలి
- మన హక్కుల కోసం ఇప్పుడు పోరాడకపోతే చరిత్ర క్షమించదు
- దక్షిణాది రాష్ట్రాల భేటీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ › 13

దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీలో 36 శాతం సహకారం అందిస్తున్నా, కేవలం 19 శాతం జనాభానే కలిగి ఉన్నాయి. అందువల్ల వీటికి పార్లమెంట్‌లో 36 శాతం ప్రాతినిధ్యం ఇవ్వాలి. రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలి. -కేటీఆర్



# రైతులకు రుణమాఫీ ముగిసిన కథ

## అర్హులందరికీ ఇచ్చినం.. ఇగ ఇచ్చేదేం లేదు

## అసెంబ్లీలో మంత్రి తుమ్మల సంచలన ప్రకటన

హైదరాబాద్, మార్చి 22 (నమస్తే తెలంగాణ): రూ.2 లక్షలకుపైగా రుణాలు ఉన్న రైతు కుటుంబాలకు రుణమాఫీ చేసేది లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టంచేశారు. అర్హులైన రైతులందరికీ ఇప్పటికే రుణమాఫీ చేశామని, ఇక ఇచ్చేది కూడా ఏమీ లేదన్నట్టుగా మాట్లాడారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల బదులిచ్చారు. రుణమాఫీ సర్వే సమయంలో కొంతమంది రైతుల వివరాలు తమకు ఇవ్వలేదని ఒప్పుకుంటూనే, › 10వ పేజీలో

### రుణమాఫీ పూర్తి చేసే దాకా వదిలిపెట్టం

- రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తాం
- సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలి: హరీశ్‌రావు
- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ › 10

